విగ్రహాలను పరిశీలించిన పురావస్తు అధికారులు

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలం, కోటకొండ పంచాయతీ, ఏటిగడ్డపల్లె సమీపంలోని పొలాల్లో బయటపడిన విగ్రహాలను గురువారం పురావస్తుశాఖ అధికారులు పరిశీలించారు. తహసీల్దార్ హరికుమార్, ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి సమాచారంతో పురావస్తు శాఖ సాంకేతిక అధికారి రామచంద్ర, తహసీల్దార్లు కోటకొండకు వెళ్లి బయటపడిన మూడు విగ్రహాలతో పాటు ఆ ప్రాంతాలను పరిశీలించారు. విగ్రహాల కొలతలు తీసుకొని వివరాలు సేకరించారు. గతంలో ఈ ప్రాంతంలో పురాతన ఆలయాల గురించి స్థానికులతో జరిగిన చర్చలు, విగ్రహాలు దొరికిన ప్రాంతంలో ఎలాంటి తవ్వకాలు చేపట్టరాదని ఆదేశాలు జారీ చేశారు. మూడు విగ్రహాలను కోటకొండ గుహలోని ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామపెద్దల సమక్షంలో భద్రపరిచారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రజతపురి ఆఫీస్: థర్డ్ ఫ్లోర్, ప్లాట్ నెం.14ఎ, సెక్టర్ వీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032.
వెబ్‌సైట్: www.shriramfinance.in, భారత్ కార్పొరేషన్యుల: పి.నెం.19/228 & 229, 20 అంతస్తు, బిల్డింగ్ నెం.8, సోనాలే బిల్డర్స్, ఎయిరోలి, నవీ ముంబై, 400708

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా విలీనమైన తరువాత ఎన్‌సీఎల్‌టీటీ బెంచ్-2 చెన్నై తేదీ: 08.11.2022 నాటి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేదీ: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆరిజిన్ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలను నిర్వహించుటకు రిజిస్టరు కాబడి వారి **రిజిస్టరు కార్యాలయం: శ్రీ బిపిఎస్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని మరియు శాఖ కార్యాలయం కడప-2 (జప్రస కంపెనీ/లిండర్‌గా వ్యవహరించబడును)**

ఐకాలు సొమ్ము చెల్లించలేదని ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలుకి ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.22.01.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడ మైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకొరకు ఇందుమూలముగా తెలియజేస్తున్నది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) టి.రెడ్డెయ్య, తండ్రి టి.చిన్నపీరయ్య, టి.నెం.75/27-9, విజయదుర్గ కాలనీ,కడప
2) కె.జాకీర్‌భాషా, తండ్రి కె.పీరయ్య ఆలంపి, టి.నెం.7-1, ఇంటిలైట్ సిటీ, ఇంద్రానగర్, కడప
3) టి.మోహన్‌కుమార్, తండ్రి చిన్న పీరయ్య, టి.నెం.75/27-9-75, విజయదుర్గ కాలనీ, కడప

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.35,66,912/- (మూడు ఐదు లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయి ఒ మాత్రమే)
రుణ ఖాతా నెంబరు : CUDP2TF2303300029
డిమాండ్ నోటీసు తేది: 20.07.2024

స్థిరాస్తుల వివరములు:
జైనుద్. ఆర్. కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, పెద్దతప్పెట్లపల్లె గ్రామపంచాయితీ మరియు గ్రామరెవిన్యూరాజువా సర్వేనెం.943/3 లో ఎ.0.18సెంట్లు, సర్వేనెం.943/4 లో ఎ.0.21 సెంట్లు సర్వేనెం. 944/1లో ఎ.0.37 సెంట్లు, సర్వేనెం.944/2 లో ఎ.0.36 సెంట్లు వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.1.12 సెంట్లు భూమి ఇందున ఎ.0.14 సెంట్లు రోడ్డు పరబడేయగా మిగిలిన విస్తీర్ణం ఎ.0.98 సెంట్లు మరియు ఇందున ఎ.0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్లు స్థలం. హద్దులు: తూర్పు: నిత్యకుమార: టి.ఆదుబాకుమార్ స్థలం, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: ఐంది రోడ్డు, దక్షిణం: ఐందిరోడ్డు, రం హద్దుల మధ్య స్థలం విస్తీర్ణం ఎ.0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్ల భూమి మాత్రమే.

సాధారణ ప్రజాసీకానికి తెలియజేయునది ఏమనగా **(SFL)** అరిశ్యత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి సంబంధించిన గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గాని, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గాని **SFL** వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప/జోనల్ కార్యాలయం **సం/- అధీకృత అధికారి,**
తేది: 22.01.2025 **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

బడి తళతళ... పారిశుద్ధ్యం భళా!

కూటమి సర్కారు రాకతో మార్పు ● ఉపాధ్యాయులపై తప్పిన భారం

కలికిరి, పీలేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడానికి కూటమి ప్రభుత్వం సన్నద్ధమైంది. వాటిని బలోపేతం చేసేందుకు పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్‌ఎంసీ)లను భాగస్వాములను చేస్తూ నిర్ణయం తీసుకుంది. తద్వారా ఉపాధ్యాయులను కేవలం బోధన నాంశాలకే పరిమితమయ్యేలా చూస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించింది. వారు పాఠశాలల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పాఠశాలల పరిశుభ్రత బాధ్యతలను ప్రముఖులు వీరికే అప్పగించనుంది. కమిటీ సభ్యులు, సచివాలయ సంక్షేమ సహాయకులు మరుగుదొడ్ల చిత్రాలు తీయాలని నిర్ణయించింది. వీటిని ఐఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేసేలా తర్ఫీదు ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించింది. ఇందుకు ప్రత్యేక పాస్ వర్డ్‌లు కేటాయించింది. బుధ, శుక్రవారాల్లో ఎస్ ఎంసీ ఒకరు, సోమ, గురువారాల్లో సచివాలయ సంక్షేమ సహాయకులు చిత్రాలు తీసి యాప్‌లో నమోదు చేయాలి. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం ఉపాధ్యాయులపై పలు యాప్‌ల పేరిట నిర్వహణ భారం మోపింది. వీటిలో వివరాల నమోదుకే వారు మంత్రికి శుభాకాంక్షలు చెబుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ పనులను స్థానిక పార్టీ నాయకులు బుధవారం అర్ధరాత్రి దాటేవరకు చేశారు. అనంతరం దుందగుంట వేర్పరు బోట్లు ఉన్న ఆరు ఫ్లెక్సీలను చించేశారు. గురువారం తెల్లవారుజామున ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక తెలుగు యువత పట్టణ నాయకుడు చాకనా రాజా పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంత్రి ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఐ జీవన్ గంగానాథ్ బాబును మండల పార్టీ నాయకులు కోరారు.

కలికిరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

ఎక్కువ సమయం వెచ్చించాలి. పలితంగా విద్యార్థులకు సరైన బోధన అందేదికాదు. ఈ పనులు చేయని వారికి ఉన్నతాధికారులు తాఖీదులిస్తున్న మాటనూ అనేకం. కూటమి ప్రభుత్వం తాజా నిర్ణయంతో వారిపై భారం తగ్గనుంది.

పీలేరు నియోజకవర్గంలో ఇలా...		
మండలం	పాఠశాలలు	విద్యార్థులు
కలికిరి	64	4,048
పీలేరు	78	6,936
వాల్మీకిపురం	60	4,580
కలకడ	52	4,290
కేవీపల్లె	75	4,055
గుర్రంకొండ	58	4,024
మొత్తం	387	27,933

గతంలో ఉత్సవ విగ్రహాలుగా పాఠశాల కమిటీలు

గత వైఎస్సార్ ప్రభుత్వం పాఠశాలల యాజమాన్య కమిటీలు రద్దుచేసి, తల్లిదండ్రుల పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసింది. సభ్యులను ఉత్సవ విగ్రహాలను చేసింది. నెలకోసారి నిర్వహించే సమావేశాలకు రావడం, సంతకం చేసి వెళ్లిపోవడానికే వారు పరిమితమయ్యారు. తాజాగా కూటమి ప్రభుత్వం పాఠశాల యాజమాన్య కమిటీలను పునరుద్ధరించి సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించి ఎక్కడా రాజీ పడకుండా మూడాలని దిశానిర్దేశం చేసింది.

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం

ప్రభుత్వ ఆదేశానుసారం వారంలో రెండ్రోజులు ఎస్‌ఎంసీ సభ్యులు, మరో రెండ్రోజులు సంక్షేమ సహాయకులు మరుగుదొడ్ల చిత్రాలు తీసి, యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఎక్కడైనా అవరోధాలుక కనిపిస్తే ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలి. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. **- కలీముల్లా, ఎంఈవో, కలికిరి**

జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాలికల హాకీ జట్టు ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె టీటీ కళాశాల మైదానంలో గురువారం అన్నమయ్య హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ బాలికల హాకీ జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 40 మంది విద్యార్థినులు హాజరయ్యారు. జట్టులో 15 మందిని ఎంపిక చేశారు. వీరిని శిక్షణ శిబిరానికి తరలించి వారిలో ప్రతిభ చూపిన వారిని తుది జట్టుకు ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన జట్టు ఈ నెల 27 నుంచి అనంతపురం ఆర్డీటీలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు జిల్లా తరపున పాల్గొంటారన్నారు. ఈ ఎంపికలో జిల్లా హాకీ అసోసియేషన్ కోశాధికారి ప్రసాదిరెడ్డి, కన్వీనర్ హితేశ్‌మోహన్, వీడీలు జలజ, నరేష్‌లో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎంపికైన హాకీ జట్టుతో నిర్వాహకులు

EENADU Classifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER
Exclusive Low- Investment Franchise Opportunities with high ROI Available District- wise in Education Sector. ✆ 7036007788.

REAL ESTATE
HOUSE FOR SALE
ఇల్లు అమ్మబడును. కడప టౌన్ రాజారెడ్డి విలేజ్ H.P. పోకేట్ పెట్రోల్ బంక్ ప్రక్క నుండుట 1.50 సెంట్లలో 2 అంతస్తుల ఇల్లు అమ్మబడును. Cell : 6281343946

LEASE/ RENT
కడప టౌన్, కళ్లెపి దగ్గర పులివెందుల రోడ్డులో రయాన్ హాల్ ప్రక్కన 20 సెంట్ల బాళీ స్థలము కమర్షియల్ ఆపరేటలకు Lease కు ఇవ్వబడును. Cont : 9492410402

TO LET
COMMERCIAL
కడప టౌన్, సాతమస్జిద్‌వలీ ఆఫీసు ఎదురుగా ఉన్న 3 అంతస్తుల భవనం (రూములు తగినవి) పార్కింగ్‌లున్నవి మరియు ఆఫీసులకు బాగుగుండు ఇవ్వబడును. Cont: 9492410402.

JOBS
హోంలా కార్స్ మరియు ఎఫర్ట్ ప్రెస్టిజ్ షోరూం ల కొరకు కడప, రాజంపేట, రాయచోటి, ప్రొద్దుటూరు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సెల్ నెం: 7093990125.
వినుత్న యంత్రాలు భూమిని బంగారు M.G. ఫ్యక్ (Tata Hitachi) యంత్రాలు, పిక్కలు, రిడుపు, బండ, నూరు నుండి 5 అడ్డ సెంట్ల స్థలాన్ని తవ్వుతాము. ఆకర్షణీయమైన ధరలు. ఎన్నిసార్లు కుదిస్తే. ✆ 92267 77722 / 96320 12814
టిస్కెట్/ఎజెంట్ ఎఆర్సీ నందు పని చేయుటకు సేల్స్‌మెన్ కావలయును. కడప నగరంలో నివసించు మగవారు మాత్రమే సంప్రదించండి. Cell: 9694035777, 9391802277

గమనిక
కాస్మెటిక్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు లేదా మీ బిడ్డకు మందులు వేసేటప్పుడు ప్రకటనదారుల వివరాలను పరిశీలించండి. ప్రకటనదారు చెబుతున్న లేదా చేయగలరని పేర్కొన్న ఏదైనా సందర్భం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల మంచి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసేటప్పుడు ప్రకటనకర్తలు ఒక్కసారి చెల్లించే మరియు పునరావృత చర్య తీసుకునే ఏకీకృత యోజనా కేంద్రం.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే
Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620
ప్రకటనలకు జి.ఎస్.టి. 5% అదనం

జామీను సంతకమని పెట్టించి మోసం

● ట్రాక్టర్ కొనుగోలు నోటీసుతో వెలుగులోకి
● పోలీసులను ఆశ్రయించిన బాధితులు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : తాను ట్రాక్టర్ తీసుకుంటున్నానని జామీను సంతకం పెట్టాలని చెప్పి తమకు తెలియకుండా తమ పేరుతో ఫైనాన్స్‌లో ట్రాక్టర్ తీసుకుని ఓ వ్యక్తి మోసం చేశాడని పట్టణానికి చెందిన రెడ్డెప్పతో పాటు పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. గురువారం బాధితులు మాట్లాడుతూ పట్టణంలోని జీవం నగర్‌కు చెందిన జి.అంబేద్కర్ 2023లో ట్రాక్టర్ తీసుకునేందుకు రమారావు కాలనీలో ఉంటున్న రెడ్డెప్ప వద్దకు వెళ్లి జామీను (మూలి) సంతకం పెట్టాలని కోరాడు. తనకు చదువు రాదని అలాంటి సంతకాలు చేయనని చెప్పగా జామీను మాత్రమేనని సంతకం చేయించుకున్నారని చెప్పారు. అంబేద్కర్ అతని పేరుతో కాకుండా తన పేరుతో ట్రాక్టర్ తీసుకున్నాడన్నారు. అతను డబ్బు కట్టకపోవడంతో ఫైనాన్స్ సంస్థ నుంచి తమకు నోటీసులు వస్తున్నాయన్నారు. అప్పట్లోనే తాము రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేస్తే చిత్తూరు సమీపంలోని ముత్తుకూరు వద్ద ఉన్న అంబేద్కర్‌ను పట్టుకొచ్చారన్నారు. అయితే స్టేషన్‌లో పనిచేసే ఓ కానిస్టేబుల్ రెండు రోజుల్లో డబ్బు కట్టేస్తాడని చెప్పి అతన్ని పంపేశారన్నారు. అప్పటి నుంచి అతను డబ్బు కట్టకపోగా ట్రాక్టర్ కూడా ఫైనాన్స్ సంస్థకు అప్గించలేదన్నారు. అంబేద్కర్ తన లాంటి వారిని చాలా మందిని మోసం చేశాడని బాధితుడు వాపోయారు. అతనితో పాటు చెప్పులు కుట్టుకుని జీవనం సాగించే వ్యక్తితో పాటు మరికొందరు బాధితులు స్టేషన్ వద్దకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. తన సందర్భంగా బాధితులకు అండగా సీఏంఓ నాయకుడు శ్రీనివాసులు, హరిశర్మలు వచ్చి మోసం చేసిన అంబేద్కర్‌పై చర్యలు తీసుకుని బాధితుడికి న్యాయం చేయాలని కోరారు.

పోలీసుస్టేషన్ ఎదుట ఫిర్యాదు పత్రాలు చూపుతున్న బాధితులు, సీఏంఓ నాయకులు

మంత్రి లోకేశ్ ఫ్లెక్సీల చించివేత

జ.కొత్తకోట, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజును పురస్కరించుకుని కొత్తకోట బస్టాండులో తెదేపా కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. ఈ మేరకు నష్టపోయిన స్థానిక పోలీసు స్టేషన్‌లో తెదేపా నాయకులు ఫిర్యాదు చేశారు. మంత్రి పుట్టిన రోజు పురస్కరించుకుని తెదేపా మండల నాయకులు బస్టాండులో ఏర్పాటు చేశారు. అన్నదానంతో పాటు కేకులో సేందుకు పాపిరి యానాలను వేయించారు. ఈ క్రమంలో బస్టాండులోని వివిధ ప్రాంతాల్లో మంత్రికి శుభాకాంక్షలు చెబుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ పనులను స్థానిక పార్టీ నాయకులు బుధవారం అర్ధరాత్రి దాటేవరకు చేశారు. అనంతరం దుందగుంట వేర్పరు బోట్లు ఉన్న ఆరు ఫ్లెక్సీలను చించేశారు. గురువారం తెల్లవారుజామున ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక తెలుగు యువత పట్టణ నాయకుడు చాకనా రాజా పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంత్రి ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఐ జీవన్ గంగానాథ్ బాబును మండల పార్టీ నాయకులు కోరారు.

తెదేపాలో చేరిన వైకాపా ఎంపీటీసీ సభ్యుడు

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు మండలంలోని వేపూరి కోట వైకాపా ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులరెడ్డి తంబళ్లపల్లె తెదేపా బాధ్యుడు జయచంద్రారెడ్డి సమక్షంలో తెదేపా కండువా వేసుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి తెదేపాలో చేరుతున్నట్లు చెప్పారు. గత వైకాపా పాలనలో నియోజకవర్గంలో అరాచకాలు, భూకబ్జాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సీడీ మల్లికార్జునాయుడు, పాలిగాడుకి వేత్త గిరిధర్‌రెడ్డి, నాయకులు త్యాగరాజు, ఆంజనేయరెడ్డి, మూగి రవిచంద్ర, శేషారెడ్డి, చిటికి శేషారెడ్డి, భయ్యూరెడ్డి, కేసీ రమణ, సురేష్ పాల్గొన్నారు.

వైకాపా ఎంపీటీసీ సభ్యుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న తెదేపా ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి

బాలిక అదృశ్యం... పోక్సో కేసు నమోదు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : బాలిక అదృశ్యం కేసును పోక్సో కేసుగా మార్చు చేసినట్లు రెండో పట్టణ ఎస్ఐ రహీముద్దీన్ తెలిపారు. పట్టణానికి చెందిన ఇంటర్ విద్యార్థిని (17) ఈ నెల 9వ తేదీన కళాశాలకు వెళ్లి కన్పించకుండా పోయింది. దీంతో బాలిక తండ్రి ప్రొద్దుటూరు మేరకు ఈ నెల 10వ తేదీన బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేశామన్నారు. అయితే పట్టణానికి చెందిన చరణ్ బాలికను తీసుకెళ్లినట్టు గుర్తించామన్నారు. బాలిక కర్ణాటక రాష్ట్రంలో ఉన్నట్టు తెలియడంతో గురువారం ఆమెను మదనపల్లెకు తీసుకొచ్చి వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. బాలిక అదృశ్యం కేసును పోక్సో కేసుగా మార్చు చేశామన్నారు. ఈ కేసులో నిందితుడైన చరణ్‌ను త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

కార్మికులపై పనిభారం తగ్గించకుంటే ఉద్యమిస్తాం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఏఐటీయూసీ జిల్లా మహాసభలను ఫిబ్రవరి 16, 17వ తేదీలలో రైల్వేకోడూరులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రాధాకృష్ణ, కార్యదర్శి మాదరాజు గంగాధర్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఏర్పడిన తర్వాత నిర్వహించే మొదటి మహాసభలను ప్రజలు, ప్రజాసంఘాలు, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణ వైతన్య, ఆయచంద్ర, మల్లికార్జున పాల్గొన్నారు.

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : పురపాలక సంఘంలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు పనిభారం తగ్గించకుంటే ఉద్యమిస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు అన్నారు. గురువారం టౌన్ హాల్‌లో యూనియన్ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ... అధికారులు కార్మికులపై పనిభారం పెంచి వేధింపులకు గురిచేస్తున్నారని దుయబట్టారు. ఉద్యోగ విరమణ పొందిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలపై దృష్టి సారించడంలేదని, పలితంగా సమస్యలు కుప్పలుగా పేరుకుపోతున్నాయన్నారు. గత సంవత్సరం మార్చి నుంచి ఆప్కాస్‌లో నూతన కార్మికుల పేర్లు నమోదు ప్రక్రియ ఆగిపోవడం, పర్మనెంట్ కార్మికులను నియమించకోకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులపై పనిభారం పడుతోందన్నారు. ఒప్పంద, ఆప్కాస్, దినసరి కూలీలను క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఉపాధ్యక్షుడు పి.ఎల్.నరసింహులు, ఎస్ఎంసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్, సీపీఎం మదనపల్లెలో శాఖ కార్యదర్శి మురళి, నాగరాజు, కేశవరావు, ఇంద్రాణి, పుష్పరాజ్, ఓబులేశు, ఉమ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, వేదికపై నాయకులు

రాజంపేటలో నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

రాజంపేట, రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను గురువారం స్థానిక పార్టీ పార్లమెంటు క్యాంపు కార్యాలయంలో మనంగా నిర్వహించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు కేకు కోశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఏర్పాటు కొత్తపల్లి మండలం పోలి చెరువు వద్ద చమర్తి ఆధ్వర్యంలో రెండు వేల మొక్కలు నాటారు. అనంతరం హత్యగాల త్రేతాశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అడ్డాల ప్రతాప్ రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలి చెరువు వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, నాయకులు

లారీ డ్రైవరు నాటకం తేటతెల్లం : డీఎస్పీ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : పోలీసులపై బురద చల్లుతూ లారీ డ్రైవర్ ఆడిన నాటకం తేటతెల్లమయిందని మదనపల్లె డీఎస్పీ కొండయ్యనాయుడు అన్నారు. గురువారం ఆయన మదనపల్లె రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పట్టణంలోని లారీ ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ నెల 21వ తేదీ రాత్రి మదనపల్లెలో రూరల్ సీఐ కళా వెంకటరమణ వాహనాలు తనిఖీ చేస్తుండే సూర్యుడిపేట చెందిన డ్రైవర్ రికార్డులు చూపించకోవాలా పోలీసులు కొట్టారని తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. ఆసుపత్రిలో తీసిన ఎక్స్‌రేలో కాలు విరిగినట్లు లేదని తెలిపారు. డ్రైవర్ కావాలనే పెద్దగా కట్టు కట్టించుకుని నాటకం ఆడాడని తెలిపారు. ఆతని వెనుకనే వచ్చిన ఇద్దరు డ్రైవర్లు కూడా వాహనాల రికార్డులు చూపించకుండా వెళ్లిపోయి తర్వాత ఆసుపత్రి వద్దకు వచ్చారన్నారు. ఈ విషయం అదే రోజు రాత్రి సీఐ కళా వెంకటరమణ తమ దృష్టికి, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారన్నారు. వాహనాల డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల తనిఖీ సమయంలో పోలీసులు ఆపితే డ్రైవర్లు లైసెన్సులు, వాహనాలకు సంబంధించిన రికార్డులు చూపించాల్సి ఉంటుందని అలా కాకుండా వెళితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లారీ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మదనపల్లె డీఎస్పీ కొండయ్యనాయుడు

LIC HFL LIC Housing Finance Ltd with you, for your dream home

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సాయినిలయం, ఫస్ట్ ఫ్లోర్, శ్రీ వెంకటరమణ కాలనీస్, హెచ్.నెం.238 & 239, ఎఐ హౌసింగ్ బోర్డ్, రాజీవ్ పార్క్ రోడ్డు, కడప-516001. ఫోన్: 08562-255434

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క ఆస్తిక్రింద తనఖాలోనున్న ఆస్తులు మరియు రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ యాక్ట్ మరియు ఎసెట్‌రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనల మరియు సెక్షన్ 13(12)తో జరిగిన చదివబడిన సదరుగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్ నందలి రూలు 8(6) ప్రకారం ఆస్తుల అమ్మకం నిమిత్తం ఇ-వేలం నిర్వహించుటకు నిర్ణయించుకొంటిరి కావున ఈ దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులకు ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తుల అమ్మకమునకు తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయబడినదనీ మరియు అందుబాటులో తెలియజేయబడినది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించలేనందున, ఈ దిగువ పేర్కొనబడిన సంతకందారులు, ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తులను సదరు పి సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14తో కలిపి చదవబడే సెక్షన్ 8 క్రింద భారతదేశపు స్థిరాస్తుల పేర్కొనియున్నారు.

| లోన్ నెం. / ఋణగ్రహీత / హామీదారుల పేరు | స్థిరాస్తి వివరములు | రిజర్వుధర (రూ.) | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) | బ్యాంక్ వివరములు (ధరావత్తు ఐడి